# అలనాటి

# జ్యోతి

## బొమ్మలతో

## ఆనాటి ఆహ్లాదకర కథలు

(1957 - 1968) :: రెండు సంకలనాలు

**సరికొత్త బాపు ముఖచిత్రాలతో**

1/4 డెమీ సైజులో

ఉజ్జాయింపుగా ఒక్కో సంకలనం : 450 పేజీలు

**2016 విడుదల :: పూర్తి వివరాలు త్వరలో...!**

వాహిని బుక్స్

"యర్లపాటివారి ఇల్లు"
ఇం.నెం. 1-9-286/2/P - (రాంనగర్ గుండు దగ్గర)
విద్యానగర్ :: హైదరాబాద్ - 500044

# ‘రచన’ రజతోత్సవ సంవత్సర సందర్భంగా రచనాభిమానులకు చిరు (ఖరీదైన) కానుక!

గత ఏడాది కాబోలు ఒక రచనాభిమాని వచ్చి మా ఆఫీసులో చెల్లాచెదురుగా పడి ఉన్న పాత ‘రచన’ సంచికలు చూసి నొచ్చుకుని, ‘ఎందుకండీ ఇలా పడేశారు?’ అనడిగేరు.

‘సెట్‌లు చేయడానికి వీలుకానివివి. పారేయలేక ఇలా ఉంచేను’ అని చెప్పడం జరిగింది.

ఆయన వాటిలోంచి ఓ డజను సంచికలు ఎంచి తీసుకుని రు. 2,000/- ఇచ్చేరు.

‘వాటి ఖరీదు అంత కాదండీ’ అంటే, ‘పాత బంగారం ఖరీదు ఎక్కువే కదండీ!’ అని రిటార్ట్ ఇచ్చేరు.

‘అయితే మీరిచ్చిన సొమ్మును ప్రస్తుతం తలపెట్టిన ‘బాపు బొమ్మలతో ఆంధ్రపత్రిక కథలు’ అనే భారీ సంకలనానికి వినియోగిస్తాను’ అని అనడంతో, ఆయన, ‘భేషుగ్గా ఉంది మీ ఆలోచన. నాలాంటి అభిమానులు చాలామంది ఉంటారు. వారికీ ఈ ఆలోచన చేరవేయండి. ఎందరు ముందుకొచ్చినా వేణ్ణీళ్లకు చన్నీళ్లు కదా!’ అన్నారు.

‘స్వచ్ఛ భారత్’, ‘స్వచ్ఛ హైదరాబాద్’ సాకారం కావాలంటే ముందు మన ఇంటిలో కొంతలో కొంతైనా స్వచ్ఛత తీసుకురావాలనే ఉద్దేశ్యంతో మా కార్యాలయాన్నీ, ఇంటినీ సాధ్యపడిన మేరకు సర్దుకునే ప్రయత్నం చేస్తూండగా, 1992 నుంచీ పోగుపడి ఉన్న పాత ‘రచన’ సంచికలను నెల వారీగా వేరుచేసి ఉంచడం సాధ్యపడింది. అప్పుడు పైన ఉదహరించిన రచనాభిమాని చేసిన హితోపదేశం గుర్తుకు వచ్చింది. దాని ఫలితమే ఈ ప్రకటన!

✪ 10 సాదా సంచికలూ + 2 ప్రత్యేక సంచికలూ రు. 1000/- కి అందజేయగలం.

✪ ఈ అవకాశం దీపావళి, 2016 వరకు మాత్రమే!

✪ ఈ పన్నెండు సంచికలూ వరుస క్రమంలో ఉండవు. కిచిడీ సంచికల సెట్‌లన్నమాట!

✪ ‘రచన’ చందాదారులు, ఉజ్జాయింపుగా, ఏ సంవత్సరం నుంచి ‘రచన’ తెప్పించుకుంటున్నారో తెలియజేస్తే ఆ తర్వాతి పాత సంచికలు పంపకుండా ఉండడానికి వీలవుతుంది.

✪ ఒకరు ఒకసారి ఒక సెట్ తెప్పించుకున్న తర్వాత మరో సెట్ కావాలనుకున్నప్పుడు, వారు ఇంతకు ముందు అందుకున్న 12 సంచికల వివరాలు తప్పనిసరిగా తెలియజేయాలి. లేదంటే అందుకున్న సంచికలే మళ్లీ అందుకునే ప్రమాదముంది.

✪ ఒకేసారి నాలుగైదు సెట్‌లు అందుకోదలచిన వారు అందుకు సరిపడినన్ని ‘వేలు’ పంపాల్సి ఉంటుంది.

✪ అభ్యర్థన అందిన వారంలోగా 10 + 2 సంచికలు రిజిష్టర్డు పోస్టులో పంపబడతాయి.

✪ ఈ సందర్భంగా మరిన్ని వివరాలు కావాలనుకున్న వారు ఫోన్(040- 2707 1500)లో సంప్రదించగలరు.

పోస్టల్ ఖర్చులు మావే! వి.పి.పి. పద్ధతి లేదు.

Multi-City Cheque/DD to be drawn in favour of **"RACHANA"**
payable at "Hyderabad" and sent to :
1-9-286/2/P. Vidyanagar, Hyderabad - 500 044

సంపుటి : 16
సంచిక : 3
జూన్ : 2016

# రచన
ఇంటింటిపత్రిక

289

పేజీలు : 100
వెల :
` 30/-

ముఖచిత్రం :: మాయదారిలో మజిలీ :: చిత్రకారుడు : బాపు (ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రిక : 6-9-1961)

చిరునామా : 1-9-286/2/P ; "యద్దనపూడివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర) ;
హైదరాబాద్ - 500 044 :: ఫోన్ : 040 - 2707 1500
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com : Visit : www.rachana.net*

సంపాదకీయం..... 5

'బాపు స్మరణీయం'

పేజీలు : 96 – 98

## సీరియల్ రచనలు

హలో... లక్షణా! – వసుంధర 11
అనూహ్య పెళ్ళి – సలీం 57

## శీర్షికలు

కిరణ్‌ప్రభ కవిత – కరుణాకర్ రేఖాచిత్రం 7
పజిలింగ్ పజిల్ – 289
నిర్వహణ : సుధామ 8
సాహితీ వైద్యం – వసుంధర 73
మనలో మనిషి :: ఆచార్య గోపు ఇన్నారెడ్డి
– కవన శర్మ 89
ఉత్తరరచన 94

## కథలు

ఇలా కూడా జరుగుతుందా!
– డి. విద్యేశ్వరి 25
ఇష్టాఇష్టాలు
– వసుంధర 32
సందు – సిహెచ్.వి. బృందావనరావు 38
గృహహింస – పాలపర్తి జ్యోతిష్మతి 43
కథాపీఠం కథ ...
సమ్యక్ నిర్ణయం
– 'కెమేరా' విజయకుమార్ 47
గొలుసు సిద్ధాంతం
– ఎలక్ట్రాన్ 68
కథాపీఠం కథ ...
షష్టిపూర్తి
–ఎన్.ఎమ్. రాజేశ్వరి 81

వచ్చే సంచికలో కథకులు ..........

**జొన్నలగడ్డ రామలక్ష్మి : యెన్నం ఉపేందర్ : దర్భా లక్ష్మీ అన్నపూర్ణ తదితరులు**

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika. All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు

కవన శర్మ

అత్తలూరి నరసింహారావు

వసుంధర

కోడూరి శ్రీరామమూర్తి

కేతు విశ్వనాథరెడ్డి

డా. ఎన్. సురేంద్ర

వై. రాంబాబు & శాయి

డా. డి.వి.ఆర్. పూషా





**'రచన' కార్యాలయం**

**చిరునామా**

1-9-286/2/పి : విద్యానగర్

(రాంనగర్ గుండు దగ్గిర)

హైదరాబాద్ -500 044

ఫోన్ : 040 - 2707 1500

*సంపాదకుడు*

**వై. వి. యస్. ఆర్. యస్. తల్పశాయి**

*అసోసియేట్ ఎడిటర్*

'హంసలేఖ'


***The Only Magazine Administered by Writers***

## ముఖచిత్రం కథ :: మాయదారిలో మజిలీ



ఆ ఆలోచన ఎవరిదైతేనేంగాక... ఆంధ్ర సచిత్ర వారపత్రిక ముఖచిత్రాలకు సరికొత్త ఒరవడిని ప్రవేశపెట్టారు బాపు, నండూరి రామమోహనరావుగారలు.

ముఖచిత్రం + దానికో కథ! మొదటగా *'మొదటి ఉత్తరం'* (16–12–1959) – 'రచన' జూన్, 2013 సంచిక ముఖచిత్రంగా వచ్చింది.

ఆ తర్వాత *'మాయదారిలో మజిలీ'* (6–9–1961).

ఈ చిత్రకథ మకుటం చూడగానే 'ఏంటో ఈ మాయదారి?' అనిపించక మానదు. నండూరివారి కథ (చూ॥ పేజీ–97)ను ఆమూలాగ్రం చదివి ఆకళింపు చేసుకుంటేగానీ అవగతం కాదు.

మధ్యతరగతి తండ్రి కూతురూ, అల్లుడూ తనెదురుగా ఎకసెక్కాలాడుకుంటూ ఆనందంగా కేరమ్స్ ఆడుకోవడం చూస్తున్నప్పుడు కాలచక్రం ఇరవై ఐదేళ్లు వెనక్కి తిరిగి వీళ్లిద్దరికన్నా ఆయన మనసు మరింత తుళ్లింతల సంద్రాన తేలియాడుతుంది.

అమ్మాయి చెయ్యి నొప్పెడుతుందని అల్లుడు హైరానపడిపోతుంటే ఆయనకి పెళ్లయిన కొత్తల్లో తన అమ్మడు కూరలు తరుగుతూంటే చేయి ఎక్కడ తెగుతుందో అని తానూ విలవిల్లాడిపోవడం తటిల్లతలా మెదలి మనసు ఆహ్లాదమౌతుంది. ఆగిన కాలచక్రంలో తన జీవితయానాన్ని ఆమూలాగ్రం నెమరువేసుకుంటాడాయన – ఈ కొత్త జంట సాక్షిగా!

కథ చివరలో ఆయన మాయదారిలో మజిలీలన్నీ దాటి ఆలోచనాస్రవంతి నుంచి తేరుకున్నతర్వాత రచయిత రాసిన రెండు వాక్యాలూ *(నాయుడుగారు తేలిగ్గా, హాయిగా నిట్టూర్చి అందంలోంచి, ఆనందంలోంచి, ఆగిపోయిన కాలంలోంచి లేచి నిలబడ్డారు. బల్ల దగ్గరకు వెళ్లి ఆగిపోయిన జేబు గడియారం తీసి కాలచక్రం ముందుకు తిప్పారు)* కొసమెరుపుకు అసలు సిసలైన నిర్వచనం అని అనిపించక మానదు!

కథలో ఓచోట *'తన మోచెయ్యి కుర్చీకి తగిలి నరం అదిరింది. ప్రాణం జిలార్చుకపోయింది'* అంటారు నండూరివారు. కానీ చిత్రంలో కుర్చీ బదులు 'మోడా' ఉంటుంది (ఆ రోజుల్లో ఢిల్లీ నుంచి వస్తున్నప్పుడు దక్షిణాది వారు తప్పనిసరిగా పేముతో చేసిన 'మోడా'లు రెంటిని రైల్వేస్టేషన్ దగ్గిర కొని తెచ్చుకునేవారు).

బొమ్మలో కుర్చీకి చోటు సరిపోదు. అందుకని 'మోడా' చోటుచేసుకుందా?! ఏమో...!

కథ ముందా?... బొమ్మ ముందా?... ఏమో!

తెలియజెప్పడానికి ఆ మహామహులిద్దరూ అందుబాటులో లేరు మరి!!!

**289**

*ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!*

# రచనాభిమానులైన చందాదారులు తరచూ అడిగే ప్రశ్న...

## "మా చందా కాలపరిమితి ఎప్పుడు పూర్తవుతుంది.... ???"

**మీ చందా కాలపరిమితి పూర్తయిందని/పూర్తవుతోందని తెలుసుకోవడానికి సులువైన మార్గం:**

ప్రతీ నెలా మీరందుకునే 'రచన' సంచిక కవరు మీది మీ చిరునామా పైన మీ చందా సంఖ్యతో బాటుగా చందా పూర్తయ్యే/పూర్తయిన సంచిక సంఖ్య ఉంటుంది. ఈ సంఖ్యను మీరందుకున్న సంచిక సంఖ్యతో సరిచూసుకుంటే మీ చందా కాలపరిమితి ఏ సంచిక వరకూ ఉన్నదో / ఏ సంచికతో పూర్తయిందో తెలుస్తుంది. దాని ప్రకారం మీ చందా కాలపరిమితిని తగు విధంగా పొడిగించుకోవడానికి వీలవుతుంది.

**ఎందుకిలా... ?**

ఎప్పటికప్పుడు చందాదారులకి రిమైండర్లు పంపాలంటే శ్రమ, టైము సంగతి అటుంచితే పోస్టేజికి మాత్రమే కొన్ని వందల... వందల రూపాయలు వెచ్చించాల్సి వస్తుంది. అంత ఖర్చును 'రచన' భరించడం కష్టమన్నది రచనాభిమానులకు విదితమే కదా!... అందుకే ఈ ఏర్పాటు చేయడం జరిగింది. చాలామంది ఈ పద్ధతికి అలవాటు పడినా ఇంకా చాలామంది అలవాటు పడాల్సిన అగత్యముంది.

**'రచన'ను బహుమతిగా పొందుతున్న చందాదారులు :**

ఎందరో రచనాభిమానులు తమ బంధువులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు 'రచన'ను బహుమతిగా పంపమని చందా కడుతున్న విషయం అందరికీ విదితమే! వారు కట్టిన చందా కాలపరిమితి ముగిసిన మీదట 'రచన' అందుకుంటున్న వారు తమంత తామే చందా కాలపరిమితిని పొడిగించుకోవడం ధర్మం కదా!... కాబట్టి మళ్లీ మొదట కట్టిన వారే పొడిగింపు చందా కూడా కట్టాలనుకోకుండా ఆలోచించి తగు నిర్ణయం తీసుకోగలరు!

బకాయిదారులైన చందాదారులు :

**చందా కాలపరిమితి ముగిసిన చందాదారులు – కారణాలు ఏవైనాగానీ – పొడిగింపుకు అనుకూలురు కాకపోతే కనీసం ఆ విషయం మాకు తెలియజేస్తే ఇక మీదట వారికి పత్రిక పంపడం నిలుపు చేస్తాము.**

చెక్కులు/డి.డి.లు/ఎం.ఒ.లు పంపే చందాదారులకు సూచనలు :

– చెక్కుల మీద కేవలం **M/s. RACHANA** అని మాత్రమే రాయాలి. ముందుగానీ, తర్వతగానీ ఏవిధమైన విశేషణాలూ (**the Editor ; payable at Hyderabad ; Telugu monthly etc., etc.,**) రాయకూడదు. అలా రాసిన చెక్కులను బ్యాంకు అంగీకరించదు.

- **Payable at Hyderabad** అన్నది డి.డి.లకు మాత్రమే వర్తిస్తుందని గమనించగలరు.

– ఎం.ఒ.లలో అవి పంపేవారి వివరాలేమీ స్పష్టంగా పోస్టల్ వారు రాయరు. అంచేత ఎం.ఒ.లు పంపేవారు విధిగా పూర్తి వివరాలతో ఉత్తరం కూడా రాయాలి. ఉభయుల సౌలభ్యం కోసం అందరూ ఉత్తరాలలో తమ ఫోన్ నెం. రాయగలరు.

289 (జూన్, 2016) సంచిక వరకూ చందా కాలపరిమితి పూర్తయిన వారందరికీ ఆ వివరాలు తెలుపుతూ, ఎంత సొమ్ము పంపడం సమంజసమో సూచిస్తూ ఉత్తరాలు రాయడం జరిగింది. ఖర్చు తడిపి మోపెడయింది. అది వేరే సంగతి!

విదేశీ చందాదారులకు ఇలా రాయాలంటే ఖర్చు తడిపి 'మోపెడు'తో సరిపెట్టుకోదు - 'విమాన' మంతవుతుంది. ఆ కారణంగా వారంతా తమ ఇ-మెయిల్ 'ఐడి'లు తెలియజేస్తే బకాయి వివరాలు తెలియజేయగలమని మనవి.

ఈ విషయమై చందాదారులందరూ పెద్ద మనసు చేసుకుని తక్షణం స్పందించి, సహకరించగలరని ఆశిస్తూ...

– సంపాదకుడు

# కిరణ్ ప్రభ చిటారు కొమ్మ చిరునామా

అముద్రిత (2006) కవితా సంపుటి (కవితా సంపుటి)

రేఖాచిత్రం



## నీ మాటతోనే...

పొద్దున కురిసిన మంచుల్లో
మందారాన్నై విరబూస్తా,
చలిగాలుల పొద్దుల్లో
పొగమంచై కప్పేస్తా,
పొగ చూరిన మబ్బుల అంచుల్లో
తటిల్లతనై మెరుస్తా,
సాయంకాలం చినుకుల్లో
హరివిల్లై నర్తిస్తా,
చీకటి కమ్మిన రాతిరిలో
కమ్మని కలగా కదిలొస్తా
నేస్తం....
నువ్వు కలిసొస్తానని మాటిస్తే....!!!

*(మే, 1990)*

# సమ్యక్ నిర్ణయం

కథాపీఠం

**దానాతురాణాం నభయం నలజ్జా అనుకోవాల్సిన రోజులివి!**

– వసుంధర

మాస్టారు చెప్పిన కథ :

ఉప్పాడ బీచ్ రోడ్డు మీదుగా కాకినాడ వెళుతున్నాను. దూరం నుంచి చూస్తుంటే ఒడ్డున ఇసుక మేటెక్కిన సరుకుల ఓడ టాంక్‌బండ్ మీద పెట్టిన యుద్ధ ట్యాంకులా ఉంది. లైట్‌హౌవుస్ దగ్గరకు వచ్చేసరికి కాలవ గట్టుమీద ఎండకు తెరచాప అడ్డంగా పెట్టుకుని దాని నీడలో వలలు తయారు చేస్తున్న యువ మత్స్యకారులు. అందులో నా దగ్గర చదువు కున్నవాళ్ళు కూడా ఉన్నారు.

బండి ఆపి వాళ్ళ దగ్గరకు వెళ్ళాను. పనిలో నిమగ్నమై ఉన్నారు. శ్రమ చేస్తున్న వారెవరైనా నాకు ఆప్తుల్లాగే కనపడ తారు. నన్ను అంత దగ్గరగా చూడగానే లేచి దండాలు పెట్టి ఆహ్వానించారు. కూర్చోవడానికి గౌరవంగా వల చుట్టను ఒకటి వేశారు. వాళ్ళ వేషభాషలను బట్టి వాళ్ళు ఏ ప్రాంతం వాళ్ళో గుర్తించే నైపుణ్యముంది నాకు.

మా శిష్యులు ఉత్సాహంగా ఎంతెంత దూరం వేట కెళ్ళారో, వాళ్ళు పడిన కష్టాలు, సాహసాలు చెప్పారు. విల్సన్ రాజు బోట్ల వర్కుషాపు పెట్టి పెద్ద పెద్ద మరబోట్లు బాగు చేయడంలో పేరు తెచ్చుకున్నాడనీ, పది మరబోట్లను కొన్నా డనీ చెప్పారు.

వారి మాటలు విని ఆనందంతో బయలుదేరిన నాకు పాత పోర్టు రైలు గేటు దగ్గరకు వచ్చేటప్పటికి మనస్సంతా కకావికలం అయిపోయింది. రైలు గేటు నానుకుని పెద్ద కాలువ. కాలువగట్టంతా ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయి కాలువను మూసేస్తోంది.

'అక్కడ ఎవర్నో చంపి బస్తాలతో మూటలుగట్టి పడేశారు' అని జనం గుడిశెల నుండి గుంపు గుంపులుగా వచ్చి చూస్తున్నారు.

ఆపదలో ఎవరన్నా ఉంటే అక్కడికి చేరడం మానవ సహజం. మురికివాడల జనాలలో ఆ లక్షణం ఇంకా అంతరించి పోలేదు. నేనూ వెళ్ళి చూశాను. కుక్కలు పీకడం వల్ల చేతి ఎముకలు, కాళ్ళ ఎముకలు బయటకు వచ్చి వికృతంగా కనపడుతున్నాయి. పై శరీరం రంగు నల్లగా మారిపోయినట్లుంది. ఆ గోనె సంచుల్లో కుక్కిన కళేబరం చూస్తుంటే చుండూరు సంఘటన గుర్తుకువచ్చి మనస్సు మరింత విషాదంగా మారిపోయింది.

రాత్రంతా ఆ కలత వీడలేదు.

ఉదయాన్నే పేపరు చూసిన తరువాత చాలా రిలీఫ్ అనిపించింది.

మెడికల్ కాలేజీ వాళ్ళు డిసెక్షన్ ఆయిన తరువాత శరీర భాగాలను బయట పారేశారట. ఈ విధంగా జరగడం చాలా సర్వసామాన్యంలా రాశారు.

ఆ చచ్చిపోయిన శరీరం ఎవరిదో? బతికుండగా ఏం చేసేవాడో?... పేరు ప్రఖ్యాతులున్న మనిషై ఉండదు.

'రేపు నా శవం పరిస్థితీ అంతేనా?' అని అనుకుంటే మనస్సులో ఎక్కడో కలుక్కుమంది.

✪ ✪ ✪

మా స్నేహితుని కొడుక్కి బి.ఎస్.ఎన్.ఎల్.లో ఇంజనీ రుగా ఉద్యోగం వచ్చింది. దానిలో జాయిన్ అవడానికి మెడికల్ సర్టిఫికెట్టు జిల్లా హెడ్ క్వార్టర్సు ప్రభుత్వ ఆసుపత్రి

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

## కమేర విజయకుమార్

## మనలో మనిషి

# ఆచార్య గోపు ఇన్నారెడ్డి

విశాఖపట్నంలో ఎల్లమ్మ తోట దగ్గరలో జిల్లా కోర్ట్ వెనకాతల పాతకాలపు స్థానికులు దిబ్బలపాలెం స్కూల్‌గా వ్యవహరించే సెయింట్ ఎంథని బడి ఉంది.


దానికి 1942కి పూర్వం, ఆచార్య ఆంద్రడి హెడ్ మాస్టర్‌గా ఉన్న రోజుల్లో మా నాన్న, నా కంటే పెద్దవాళ్లైన మా అన్నలనిద్దరిని, ఒక బావని కొన్ని క్లాసులు చదివించారు.

యుద్ధం ముగిసి ఆంధ్రా యూనివర్సిటీ 1946లో విశాఖపట్నానికి తిరిగి తరలి వచ్చాక మా మూడో అన్నయ్య సీతారామశాస్త్రినీ అదే స్కూల్లో చేర్చారు. అప్పటికి ఆచార్య గోపు ఇన్నారెడ్డి హెడ్‌మాస్టర్‌గా ఉన్నారు. స్కూలుకి, దిబ్బల పాలెం స్కూల్ అన్న పేరు మరుగున పడి సెయింట్ ఎంథని బడి అన్న పేరు స్థిరపడింది.

నేను కడసారి సంతానమే కాక అనారోగ్యపు పిల్లాడి నవటం చేత నన్ను స్కూలికి పంపేవారు కాదు. చదువు ఇంట్లోనే సాగేది.

1947లో స్వతంత్రం వచ్చింది. స్కూళ్ళల్లో పిప్పరమెంట్లు పంచి పెట్టారు. మా ఇద్దరు అక్కలు, ఒక అన్నయ్య తెచ్చుకు తిన్నారు.

దాంతో నన్ను కూడా బళ్ళో వెయ్యవలసినదే అని పేచి పెట్టాను. నా బాధ పడలేక మా రాముడు అన్నయ్యకి నన్ను చేర్చే బాధ్యత అప్పచెప్పారు మా నాన్న. అప్పటికే నేను ఇంట్లో ఐదో క్లాసు పుస్తకాలు చదువుతున్నాను. అందుచేత నన్ను అక్కడ అదే స్కూలుకి చెందిన ఎలిమెంటరీ విభాగంలో ఐదవ తరగతిలో చేర్చుకోవటానికి పరీక్షించి, పనికిరానని



తేల్చారు. నేను నాలుగులో కూర్చోవటానికి ఒప్పుకోలా.

మా నాన్న, “ఇది జనవరి కదా... వాడిని 5లో చేర్చుకోండి. పెద్ద పరీక్షల్లో తప్పితే ఉంచేద్దురుగాని” అని ఫాదర్ గోపు ఇన్నారెడ్డితో అనటం, ఆయన, “సరే” అని నవ్వటం జరిగింది.

అప్పుడు ఆయన నవ్వు చూసి ఆయనతో ప్రేమలో పడ్డాను. 5 పాస్ అయి 6 (మొదటి ఫారం అనే వారు ఆరోజుల్లో)కి హైస్కూల్ విభాగానికి మారాను. మారటానికి ముందు మరో ప్రవేశ పరీక్షకి కూర్చుని పాస్ అయ్యాను.

స్కూల్ 10 గంటలకి. మొదటి గంట 9.45కి.

ఆ సమయానికి పేప బెత్తంతో సహా ఫాదర్, గేటు వద్ద సిద్ధంగా ఉండేవారు. ఆయనని తప్పించుకుని ప్రార్థనా స్థలానికి పరిగెత్తేవాళ్ళం. తప్పించుకోవటం ఒక విజయం.

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

కవన శర్మ

# ఉత్తర రచన

'రచన' ఏప్రిల్ సంచికలో కథలన్నీ బాగున్నాయి.

బాపుగారి బొమ్మతో అలరించిన కథ 'జనస్థానం' హైలెట్‌గా చెప్పాలి. ఈ కథ రామాయణంలో వున్నదా? లేక కల్పితమా అన్నది తెలియదు. మీరు బాపు బొమ్మలతో పాత కథలు అన్నీ కలిపి ఒక పుస్తకం విడుదల చేస్తామని చాలా కాలంగా ఊరిస్తున్నారు. ఈలోగా చాలా కథలు ఇలా మీ 'రచన'లో ప్రచురించడం జరుగుతోంది. రేపు మీరు చెప్పిన పుస్తకం విడుదల చేసినప్పుడు అందులో తిరిగి ఈ కథలన్నీ వుంటాయా... అని అనుమానం. ఎందుకంటే ఒకసారి మీ పత్రికలో చదివాక మళ్ళీ అందులో చదవడం అంత అవసరం అనిపించదు కదా!

*– టి.యస్. కళాధర్ (గుంతకల్లు)*

*(ఆ కథ రామాయణంలో ఉన్నదా లేదా అన్నది పరిశోధకులు తేల్చాలి. 'ఆనాటి ఆంధ్రపత్రిక కథలు – అలనాటి బాపు బొమ్మలతో' పుస్తకం భారీ బడ్జెట్‌తో కూడుకున్నది కాబట్టి ఆలీశమౌతోంది. 'రచన'లో పునఃప్రచురితమౌతున్న కథలు తొంభై తొమ్మిది శాతం ఆ సంకలనంలో రావు కాబట్టి మీరు నిశ్చింతగా ఉండొచ్చు. – సం॥)*

ఏప్రిల్ 'రచన'లో 'సుకృత' కథ.

నా కథలోని అక్షరాలను అందమైన అచ్చులో చూసుకొని, ఉగాది నుండి ఈ రోజు వరకు ఆనంద లోకంలో ఉన్నాను. భయపడకండి! బైపాస్... దాకా... ఉద్వేగం కంటిన్యూ కాలేదు.

'రచన' జన్మదిన సంచిక మా ప్రసూతి గది(లేబర్ రూమ్)లో కూర్చొని చదివాను. చదువుతూనే ఉన్నాను.

నేను ఎం.బి.బి.ఎస్. చదివే రోజుల్లో క్లాస్ ఎగ్గొట్టి... 'ఐ లవ్ యూ' చదివాను.

'రచన' 24.4 సంవత్సరాలకు 'జ్యోతి బహుమతి : కథా పురస్కారం' ద్వారా యద్దనపూడిగారి చేతి మీదుగా వెయ్యి నూటపదహార్లు అందుకున్నాను.

పదిమందిలో పెద్దదాన్ని. అమ్మా నాన్నా, ఏ ఒక్కరినీ, ఏ ఒక్కసారి ఒక్కమాట, పెద్దగా... కనీసం గట్టిగా అనలేదు.

అమ్మకు 83వ యేట సేవ చేసే భాగ్యం నాకు కలిగింది. నా 'సుకృతమే!'

మరొక్కసారి కృతజ్ఞతలతో...

*– డా॥ పి. అంజనీదేవి*
*(శ్రీరామనవమి : హనుమకొండ)*

టన్ను పిచ్ బ్లెండీని శుద్ధి చేస్తే అతి విలువైన ఒకటో రెండో నలుసుల రేడియం యురేనియంలు లభించినట్లు మే 'రచన'లో ఆరు పేజీల కవన శర్మగారి వ్యాసంలో వై వి రావుగారి పూర్తి పేరు యరగుడిపాటి వరద రావు అని, హావ భావాలతో చక్కని సంభాషణా శైలితో నటించే నటి లక్ష్మి ఆయనగారి కూతురని, మొదటి కన్నడ సినిమా 'సతీ సులోచన తీశాడని, 'గరుడ గర్వభంగం', 'సత్యభామ' సినిమాలలో శ్రీకృష్ణుని వేషం వేసి తన అందచందాలతో మెప్పించాడని, మధురగాయకుడు శ్రీ ఎం ఎస్ రామారావుగారితో నండూరి వారి పాట 'ఎన్నెలంతా మేసి' పాడించి ఆయనపైనే చిత్రించాడని, 'పాండవ అరణ్య వాసం' మూకీ తీశాడని, వితంతు వివాహానికి సమర్థనగా 'మళ్ళీ పెళ్ళి', పభుత్వోద్యోగులపై 'తాసిల్దార్' చిత్రాలు నిర్మించి, సాంకేతికతను సినిమాల్లో ప్రవేశపెట్టి, భారతరత్న శ్రీమతి ఎం ఎస్ సుబ్బులక్ష్మిగారిని నారదుడిగా వేయించి... ఇలా ఇద్దరు 'ఎం ఎస్'లను వెండితెరకు పరిచయం చేసిన ఘనత పొంది, బలిజేపల్లికి తెలుగు తెరపై గౌరవం కల్పించినవాడు, కొంకణి, తమిళ సినిమాలు తీశాడని తెలిసి ఎంతో సంతోషించాను. అసలు వై వి రావు అనే పేరులోనే ఏదో గొప్ప 'రిథం' ఉందనిపిస్తుంది. పది సినిమాలలో అందాల నటుడుగా, పదిహేను సినిమాలకు దర్శకుడుగా చతుర్భాషా చిత్ర నిర్మాతగా వర్ధిల్లిన 'వై వి'కి జేజేలు! ఆయన్ను పరిచయం చేసిన శ్రీ కవన శర్మగారికి, ప్రచురించిన మీకూ అభినందనలు!

'అతి ప్రేమ కూడా మూర్ఖమే' అన్న విషయం 'అమ్మలగన్న యమ్మ కథ'లో శ్రీమతి జి ఎస్ లక్ష్మి చక్కగా వివరించారు. తల్లి ప్రేమకు అనేక స్తరాలు ఉంటాయి. కొందరు ఉప్పొంగిపోతే కొందరు, లోపలే అణచుకొంటారు. మాతృత్వపు మహత్యాన్ని వర్ణించిన కథ భేషుగ్గా ఉంది.

'స్మృతి' పేరుతొ వదాన్యులను, సాహితీసేవాసంపన్నులను ఫోటోలతోసహా పరిచయం చేస్తున్న తీరు అభినందనీయం! అందరికి ఆదర్శం కూడా!

*– గబ్బిట దుర్గాప్రసాద్ (ఉయ్యూరు)*

మే సంచికలో గబ్బిట దుర్గాప్రసాద్‌గారి ఉత్తరంలో 'చరణ దాసి' (చరణదాసి అని వ్రాయాలి) సినిమా నీళ్లకాగు సీన్‌లో హాస్యం పండించిది గోవిందరాజుల సుబ్బారావు, రేలంగి, జానకి. డాక్టర్ శివరామకృష్ణయ్య కాదు.

*– డి. ఎస్. శంకర్ (వక్కలంక)*

*('చరాణదాసి' ముద్రారాక్షసం. నీళ్లకాగు సీన్ వివరణకు కృతజ్ఞతలు! – సం॥)*

నా అదృష్టం పండి రెండేళ్ల క్రితం కథ 'గోరింటాకు గోంగూర పచ్చడి' మీ–మా మే నెల 2016 రచనలో చోటు చేసుకోవటం



శ్రీ బోయ జంగయ్య
(1-10-1942 :: 7-5-2016)

శ్రీ బోయ జంగయ్య పేరు తెలియని సాహిత్యాభిమాని ఉండరనడం అతిశయోక్తి అనిపించుకోదు. కథ, కవిత, నవల, బాల సాహిత్యం, జీవిత చరిత్రలు... ఇలా అనేక ప్రక్రియలలో సాధికారిక రచనలు చేసిన రచయిత. అయినా చాలామంది ఆయన్ని 'కవి'గానే ఎక్కువగా గుర్తించారు.

*'పూజారి చేసిన/ గుడిగంటల సందడికి/ ఆలయ గోపురాల నుండి ఎగిరిన పావురాలు/ ప్రభువు ప్రార్థన కోసం/ పాస్టరు చర్చి తలుపులు తెరిచినపుడు/ ఎగిరిన పావురాలు/ అల్లా ఓ అక్బర్/ మోజెన్ పిలుపుకు/ మసీదు మీనారుల నుండి/ ఎగిరిన పావురాలు.../ అన్నీ కలిసి తిరుగుతున్నై/ కాని.../ పూజారి/ పాస్టర్/ మోజెన్'* – ఏమిటి ఈ తేడాలు అని ప్రశ్నిస్తాడు కవి జంగయ్య. *(సౌజన్యం : డా॥ పి. కనకయ్యగారి నివాళి)*. మతాల మధ్య అడ్డుగోడలను, తారతమ్యాలను పడగొట్టాలని ఆకాంక్షిస్తాడు. ఇలాంటి కవితా ప్రవాహాల జోరులోనే ఆయనకు కవిగా ముద్ర పడి ఉండొచ్చు.

అయితే, ఆధునిక ఉత్తమ నవలల్లో ఆయన రాసిన *'జాతర'* ఒకటి అని చెప్పక తప్పదు. ఆయన వెలువరించిన ఆరు కథాసంపుటాలు కథకుడిగా ఆయన ప్రజ్ఞను చాటి చెబుతాయి. అందులో ఒక సంపుటి పేరు *'చీమలు'*. ఆ *'చీమలు'* కథ *'రచన'* *(మే, 1995)*లో ప్రచురితమైంది. ఆ కథలో ఆనాటి జనజీవనాన్ని, సామాజిక స్థితి గతులను ఆవిష్కరించారు బోయ జంగయ్య. ఆయనే గనక కథాప్రక్రియ మీదనే సంపూర్ణ దృష్టి సారించి ఉంటే తెలుగు కథాసాహిత్యం మరెంత సుసంపన్నం అయి ఉండేదో! వ్యక్తిగా మంచి స్నేహశీలి. మాటలో మర్యాద, మన్ననలో వినమ్రత ఉట్టిపడుతుండేవి. చాలా తక్కువ మందికి తెలిసిన విషయం – 1969 తెలంగాణ ఉద్యమంలో ఆయన చురుకైన పాత్ర పోషించాడని. మేం కలిసిన సందర్భాలలో ఒకటి రెండుసార్లు ఆనాటి కబుర్లు చోటుచేసుకోవడం మరపురాని విషయం!

*– శాయి*

నా అదృష్టం! థాంక్యూ సార్! కాంప్లిమెంటరీ కాపీ పంపి పుణ్యం కట్టుకున్నారు. థాంక్యూ!

మరో విషయం! నెలనెలా రూ.30/– పెట్టి రచన మార్కెట్‌లో కొనలేని ఆర్థిక దుస్థితి! చందా కట్టి తెప్పించుకోనూలేను.

'రచన' నిర్వహించే కథల పోటీల వివరాలు దయతో నాకు తెలియపరిస్తే... పోటీల్లో నేనూ పాలు (పెరుగు కాదు) పంచుకునే అవకాశం కల్పించినవారౌతారు.

మీ సహాయ సహకారాలకు సర్వదా నమస్సులు సమర్పితం!

*– యస్. వివేకానంద (హైదరాబాదు)*

*(రెండేళ్ల క్రితం నాటి **కథ** గత నెలలోనే రావడం అన్నది ఆ కథ చేసుకున్న **అదృష్టమే!** కథల పోటీల వివరాల 'పాలు' (పెరుగు కాదు) మీకు ప్రత్యేకం ఉచితంగా పోయడం అన్నది మా ఆర్థిక తాహతుకు మించిన పని! – సం॥)*

ఈ నెల 'రచన'లో – వచ్చే సంచికలో 'కెమేరా' విజయ కుమార్ కథను ప్రచురిస్తున్నట్టు చూశాను.

మే 9వ తేదీన హఠాత్తుగా అతడు స్వర్గస్తుడయ్యాడని (అతను నాస్తికుడు. అందుచేత ఈ మాటను అంగీకరించకపోవచ్చు) తెలపడానికి విచారిస్తున్నాను.

అతను చాలా కాలం క్రితం తాను 'రచన'కు ఒక కథను పంపానని చెప్పాడు. దేహదానం చెయ్యదలచుకున్న తనకు జిల్లా ఆస్పత్రి వారు ఏమాత్రం సహకరించలేదని వాపోయాడు. ఈ అనుభవంతో కథను రాసి 'రచన'కు పంపానని చెప్పాడు. మీరు ప్రచురిస్తున్న కథ బహుశా అదే కావచ్చుననుకుంటున్నాను.

మా ఇంటికి వచ్చినదప్పుడల్లా 'రచన' పత్రికను తిరగేసి తన కథ పడిందేమోనని వెదుక్కునేవాడు. చనిపోయిన తర్వాత అతని కోరిక తీరినందుకు సంతోషంగానూ, విచారంగానూ ఉన్నది.

తాను కోరుకున్నట్టుగా – దేహదానం జరిగింది. ఆ కోరికను కూడా నెరవేర్చుకోగలిగాడు.

*– కోడూరి శ్రీరామమూర్తి (రాజమహేంద్రవరం)*

*(ఆ కథావస్తువు గురించిన మీ ఊహ సరైనదే! బ్యాంకు ఎకౌంటులో నమోదైన పూర్తి పేరు తెలియజేయమంటూ ఆయనకి మే మొదటి వారంలో ఉత్తరం రాయడం జరిగింది. ఇంతలోనే... ఈ వార్త!*

*నిజ జీవితంలో నెరవేర్చుకోలేని కోరికలు తీరినట్లు కథల్లో రాస్తుంటాం. కథలో తీరని కోరికను హృద్యంగా ఆవిష్కరించిన 'కెమేరా'గారి కోరిక మరణానంతరం తీరడం అన్నది....!!*

*– సం॥)*

వచ్చే సంచికలో ప్రారంభం!

అప్రకటిత నవల

**సిగ్గులేనివాడు**

రచన

**క్రొవ్విడి లక్ష్మన్న**

అతిత్వరలో ప్రారంభం!

**బీనాదేవి**

సరికొత్త

సీరియల్ నవల

**మనస్సాక్షి**

బాపిస్టుల కోసం
బాపిస్టుల సహకారంతో
బాపిస్టు తయారించిన

బాపు

ఉత్తర రచనలు

## తొమ్మిది 'రచన' సంచికల నవరత్నమాలిక

2014 అక్టోబరు-నవంబరు నుంచి 2015 ఆగస్టు వరకూ 'రచన' తొమ్మిది సంచికలను "బాపు ఉత్తర రచన" స్పెషల్‌గా వెలువరించడం జరిగింది.

ఈ ప్రత్యేక రచనలలో...

- అభిమానులకు, ఆత్మీయులకు బాపు రాసిన నవరసభరితమైన ఉత్తరాలున్నాయి.
- ఇంతవరకు ఎక్కడా కనిపించని బాపు రేఖాచిత్రాలు, వర్ణచిత్రాలు కనిపిస్తాయి.
- అలనాటి మన బాపుని రమణీయంగా స్మరింపచేసే కబుర్లూ ఉన్నాయి.

ఈ సెట్ మీ లైబ్రరీలో ఉంటే బాపురమణ కొంచంగా మీతో ఉన్నట్టే!

ఇవి బాపు ఇస్టుల సహకారంతో తయారైన విశిష్ట సంచికలు!

ఈ నవరత్నమాలిక మొత్తం వెరసి 1388 పుటలు.

ఈ తొమ్మిది 'రచన' సంచికల నవరత్నమాలిక కావల్సిన వారు ` 550/- పంపితే రిజిష్టరు పోస్టులో పంపుతాం.

పోస్టల్ ఖర్చులు మావే! వి.పి.పి. పద్ధతి లేదు.

Multi-City Cheque/DD to be drawn in favour of **"RACHANA"** payable at "Hyderabad" and sent to : 1-9-286/2/P. Vidyanagar, Hyderabad - 500 044

## ముఖచిత్రం కథ ::
## మాయదారిలో మజిలీ




**అం**దంలోంచి, ఆనందంలోంచి, ఆగిపోయిన కాలంలోంచి లేచి నిలబడ్డారు నాయుడుగారు. తృప్తిని నిట్టూర్చారు. వయసు మీదపడ్డ ఇన్నేళ్లకు, ఇన్నాళ్లకు ఈనాడు వయసు మీద ఉన్నవాడిగా జవసత్వాలతో నిండినట్టుంది దేహం. పువ్వులా తేలిగ్గా ఉంది. మూడు నుంచి నాలుగు దాకా కూతురూ, అల్లుడూ కారం బోర్డు ఆడడం చూడడం అనేది ఇంత దివ్యమైన అనుభూతిని ఇవ్వగలదని ఆయన ఇప్పుడే గ్రహించాడు. ఈ గంట సేపూ కాలం కూడా ఆగి, తన ప్రక్కనే కూర్చుని, తనతో పాటే కాలాతీత స్థితిలో ఉండి హాయిగా ఆడుకుంటున్న నవదంపతుల ఆట చూస్తూ ఉండిపోయింది. వాళ్ల ఆనందానికీ, ఆ సన్నివేశం అందానికీ చ(త్రమే వాటిని చిత్ర పటాలుగా నిలిపి చూపెట్టింది.

తను వయసులో ఉన్నపుడు జీవితం అంతా ఆనందంగా అందంగా మా(త్రమే కనబడేది. గృహస్థు అయి బాధ్యతలు పెరిగాక, జీవన సమరం ఆరంభించాక చాలా భాగం దుఃఖమయంగా, అక్కడక్కడ సుఖాల ఒయాసిస్సులతో తెల్ల మచ్చల నల్ల పిల్లిలా కనపడేది. ఇపుడు అన్న వ(స్త్రాలకు లోటు లేకుండా నాలుగు రాళ్లు వెనకేసి ఇల్లు కట్టి, కూతురుకి పెళ్లి చేసి స్థిమిత పడ్డాక మనసులో వికారాలు తగ్గిపోయాయి.

ఈ స్థితికి పేరు తెలియలేదు. ఇది ఆనందమూ కాదు, దుఃఖమూ కాదు. రెండూ కానిది. బహుశా రెండింటికి మధ్య ఉండేది.

ఇవాళ హఠాత్తుగా జీవితం పాతికేళ్లు వెనక్కి జరిగినట్టయింది.

పిల్లల ముచ్చట చూస్తూ ఉంటే తన జీవితపు మధుర ఘట్టాల ఆల్బంలో పాత పేజి తీసి చూసినట్టయింది.

ఈ క్షణాలన్నీ తను అనుభవించినవే!

ఈ ఆనందం, తను మునిగి స్నానం చేసినదే!

కాని ఇపుడు వీళ్ల (ప్రక్కన కూర్చుని చూసి చూసి వీళ్లతో పాటు తనూ పాలు పంచుకోబోతే అందేలా లేదు.

వాళ్ళతో పాటు వాళ్ళకి ఉజ్జీగా తనూ జోక్‌లు వేయబోయాడు.

మొగుడూ పెళ్లాల సరసాలూ – అందులోను పడుచు వాళ్ళవి, కొత్త వాళ్ళవి బొత్తిగా తలా తోకా లేకుండా అర్థం పర్థం లేకుండా ఉంటాయి.

నిష్కారణంగా నవ్వుతారు, నవ్వుకుంటారు.

చేతులు తగిలితే ఒళ్లు పులకరిస్తుంది కాబోలు... కళ్లు మూసుకుంటారు.

అది బాధో, ఆనందమో, బాధ కలిగించేటంతటి ఆనందమేమో... వెధవది గుర్తురాటం లేదు ఇపుడు.

మళ్లీ మళ్లీ కావాలని మునివేళ్లు తగిలించుకుంటారు.

దొంగచూపులు చూసుకుంటారు.

నవ్వుతారు. సిగ్గుపడతారు.

తానూ అందులో జొరబడి ఏదేనా జోక్ చేస్తే జాలిగా చూస్తారు. బావుండదు... ముసలాడేమనుకుంటాడో అన్నట్టు నవ్వుతారు. వెంటనే నవ్వుకుంటారు. తను మంచి జోక్‌నే వేస్తున్నాడు మరి! వాళ్లు పగలబడి నవ్వ

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# కెమేరా విజయకుమార్



Respected Sai Garu,

You made a mention in May 2016 issue that in June issue stories of Electron, Camera Vijaykumar etc., will be published. I am sorry to inform that on 9-5-2016, in the morning, Sh. Vijaykumar collapsed at Rajahmundry Railway Station while returning from HYD after visiting their son and while boarding an auto. Luckily his wife was also with him while he breathed his last. He donated his body for Medical fraternity.

He was an excellent Photographer and a Rationalist. I am attaching a photo taken by him during his visit to Hanamkonda. His name was actually M. Vijayakumar and *'Camera'* Vijayakumar was the name by which he was known because of his hobby.

He was an Head Master of one of the Municipal High Schools of Rajahmundry and retired, I think about five or six years ago. His wife Smt. Chaganti Dharmavati, also a retired as Head Master of a Municipal High School.

We were his immediate neighbors while living at Rajahmundry.

*- P V Ramana Rao (Electron) (e-mail)*

ఆయన కథ 'కౌముది-రచన' కథల పోటీ(2013)లో సాధారణ ప్రచురణకు ఎంపిక కాబడినది. ఆ కథలు మాకు నవంబరు, 2015లో అందిన కారణంగా ప్రచురణలో జాప్యం అనివార్యమైంది. ఆ కథావస్తువు పార్థివ దేహ దానం గురించి కావడం యాదృశ్చికం! ఇదివరలో ఆయన కథాసంపుటి 'నెగెటివ్ కథలు', 'సాహితీవైద్యం' శీర్షికలో, విపులంగా పరిచయం చేయబడింది కూడా! మంచి కథకుడు ఆయన. 'కెమేరా'గారు తీసిన ఫొటో క్రింద ప్రచురిస్తున్నాము. - సం॥





Phone : 040 - 2707 1500